ముజఫర్‌ హుస్సేన్‌కు నివాళి



ముజఫర్‌ హుస్సేన్‌ పార్థివదేహాన్ని సందర్శిస్తున్న చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌ ఒవైసీ

సంతోష్‌నగర్‌: సంతోష్‌నగర్‌ డివిజన్‌ మజ్లిస్‌ పార్టీ కార్పొరేటర్‌ మహ్మద్‌ ముజఫర్‌ హుస్సేన్‌ బుధవారం రాత్రి అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌ ఒవైసీతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసానికి చేరుకొని పార్థివదేహానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి పార్టీ పరంగా కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు.

అల్లుకున్న ప్రమాదం



గౌలిపురా: హనుమాన్‌నగర్‌లో సెల్‌ టవర్‌కు మొక్క తీగలు అల్లుకుపోయి ప్రమాదకరంగా మారింది. పూర్తిగా టవర్‌కు అల్లుకుపోయి టవర్‌ కనిపించకుండా పోయింది. ఈ దారిలో రాకపోకలు సాగించే పాదచారులు, వాహనదారులు, విద్యార్థులు ఈ తీగలతో రానున్న వర్షాకాలం సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు వస్తాయోనని భయాందోళనకు గురవుతున్నారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

కోట బోనాలు తెలంగాణకే తలమానికం



హనుమంతరావును సన్మానిస్తున్న చంటిబాబు తదితరులు

గోల్కొండ: గోల్కొండ కోట బోనాలు తెలంగాణ రాష్ట్రానికే తలమానికం అని మాజీ ఎంపీ సీనియర్‌ కాంగ్రెస్‌ నాయకులు వి.హనుమంతరావు అన్నారు. గోల్కొండ జగదాంబిక మహంకాళి బోనాల జాతర ఉత్సవ కమిటీ చైర్మన్‌ చంటిబాబు గురువారం ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. అనంతరం వి.హనుమంతరావు మాట్లాడుతూ..కాంగ్రెస్‌ హయాంలోనే గోల్కొండ కోట బోనాలకు ప్రపంచ గుర్తింపు వచ్చిందన్నారు. బోనాల ఏర్పాట్లల్లో ఎటువంటి లోటుపాట్లు రాకుండా అన్ని శాఖల అధికారులతో కలిసి బోనాలను విజయవంతం చేయాలని కోరారు. సీనియర్‌ కాంగ్రెస్‌ నాయకులు పరమానందం, బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు ఎస్‌.శ్రీకాంత్‌, సురేష్‌గౌడ్‌, అనిత తదితరులున్నారు.

నూతన కమిటీ ఎన్నిక



అబిడ్స్‌: ఎక్సైజ్‌శాఖ కానిస్టేబుల్‌, హెడ్‌కానిస్టేబుల్‌ టీఎన్జీఓస్‌ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గురువారం టీఎన్జీఓస్‌ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎం.ముజీబ్‌ హుస్సేని ఆదేశాల మేరకు టీఎన్జీఓస్‌ అసోసియేట్‌ అధ్యక్షుడు కేఆర్‌.రాజ్‌కుమార్‌, ఏవీ శ్రీధర్‌ నాయుడులు నూతన కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా మహ్మద్‌ నయీముద్దీన్‌, ఉపాధ్యక్షులుగా సంతోష్‌, మల్లికార్జున్‌రెడ్డి, కమలాకర్‌రావు, కార్యదర్శిగా మహేశ్వర్‌రావు, సంయుక్త కార్యదర్శిగా సునీత, కోశాధికారిగా శివచారి, ఆర్గనైజింగ్‌ సెక్రెటరిగా రవి నాయక్‌, ఈసీ సభ్యులుగా సునీత, మహజబీన్‌, ప్రవీణ్‌ నియమితులయ్యారు. నూతన కమిటీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుర్రాడి శ్రీనివాస్‌, వైదిక్‌ శాస్త్రి, శంకర్‌ పాల్గొని నూతన కమిటీని అభినందించారు.

బోనాల కో ఆర్డినేషన్‌ సమావేశం వాయిదా



రాఘవేందర్‌

చార్మినార్‌: ఈసారి జరిగే ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకొని ఉన్నతాధికారులతో పాటు ఉత్సవాల నిర్వాహకులతో నిర్వహించ తలపెట్టిన ఉన్నత స్థాయి కో ఆర్డినేషన్‌ సమావేశం ఈనెల 10వ తేదీకి వాయిదా పడిందని భాగ్యనగర్‌ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్‌ గోపిశెట్టి రాఘవేందర్‌ తెలిపారు. డాక్టర్‌ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సేవా సంస్థలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ ఆధ్వర్యంలో ఈనెల 6న జరగనున్న బోనాల కో ఆర్డినేషన్‌ సమావేశం వాయిదా పడిందన్నారు. ఈ సమావేశాన్ని తిరిగి 10న నిర్వహించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాల ప్రారంభానికి ముందే జరిగే ఈ సమావేశంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు కార్యాచరణను రూపొందిస్తారన్నారు.

చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధం

8న ఎగ్జిబిషన్‌ గ్రౌండ్‌లో పంపిణీ

- 7న పాతబస్తీ దూద్‌బౌలిలోని బత్తిని నివాసంలో పూజలు
- మొదట్లో చేప మందు.. ప్రస్తుతం చేప ప్రసాదంగా మార్పు



చేప ప్రసాదం తయారీకి వినియోగించేది ఈ బావి నీరే..



దూద్‌బౌలీలోని స్వగృహంలో చేప ప్రసాదం పంపిణీ (ఫైల్‌)

చార్మినార్‌: ఆస్తమా రోగులకు చేప ప్రసాదాన్ని పంపిణీ చేయడానికి బత్తిని కుటుంబసభ్యులు అంతా సిద్ధం చేస్తున్నారు. మృగశిర కార్తె సందర్భంగా ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ఎగ్జిబిషన్‌ గ్రౌండ్‌లో ఆస్తమా రోగులకు చేప ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నారు. కార్తె ప్రవేశం రోజైన జూన్‌ 8 నుంచి చేప ప్రసాదం పంపిణీ జరుగుతుంది. చేప ప్రసాదం తయారీలో భాగంగా ఈ నెల 7న ఉదయం 10 గంటలకు దూద్‌బౌలీలోని స్వగృహంలో సత్యనారాయణ స్వామి వ్రతం, బావి పూజా కార్యక్రమాలు ఉంటాయని బత్తిని కుటుంబసభ్యులు తెలిపారు. పూజల అనంతరం బత్తిని కుటుంబ సభ్యులందరూ కలిసి అదే రోజు రాత్రి నుంచి చేప ప్రసాదం పంపిణీ కోసం తయారీ ప్రారంభిస్తారు. 8న ఉదయం ఇంట్లోనే కుటుంబసభ్యులందరూ చేప ప్రసాదాన్ని స్వీకరించిన అనంతరం ఎగ్జిబిషన్‌ గ్రౌండ్‌కు తరలించి చేప ప్రసాదం పంపిణీ చేయనున్నారు.

చేప ప్రసాదానికి ఇంట్లోని బావి నీరునే వినియోగిస్తాం..

ప్రతి ఏడాది దూద్‌బౌలిలోని తమ స్వగృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చేప ప్రసాదాన్ని తయారు చేస్తాన్నారు. ఇంటి బావిలోని నీటితోనే ఈ చేప ప్రసాదాన్ని తయారు చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. పూర్వీకుల నుంచి ఈ బావిలోని నీటినే వాడుతున్నామన్నారు. కుటుంబ సభ్యులందరితో కలిసి సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించిన అనంతరం తమ కుటుంబ సభ్యులు ముందుగా చేప ప్రసాదాన్ని స్వీకరిస్తారన్నారు. అనంతరం పంపిణీ కోసం దూద్‌బౌలి నుంచి ఎగ్జిబిషన్‌ గ్రౌండ్‌కు తరలిస్తామన్నారు.

మూడు రకాల చేప ప్రసాదం..

చేప మందును మూడు రకాలుగా తయారు చేస్తారు. చేపతో ఇచ్చే మందు, బెల్లంతో ఇచ్చే మందు, కార్తె మందు. 2 నుంచి 3 అంగుళాల కొరమీను చేపతో ఇచ్చే ప్రసాదంలు 10 గ్రాములుంటుంది. 30 గ్రాములు కలిగిన కార్తె మందును మూడు డోసులుగా 45 రోజుల పాటు వాడాలి. 15, 30, 45 రోజుల్లో కార్తె మందును వాడాలి. చేపతో మింగడం ఇష్టం లేని వారికి బెల్లం ప్రసాదాన్ని అందజేస్తారు. నిజానికి చేపతో తీసుకునే ప్రసాదమే సత్ఫలితాలిస్తుందని చెబుతున్నారు.

రెండు గంటలకు ముందుగా..

చేప ప్రసాదం స్వీకరించే ముందు రెండు గంటల వరకు ఎలాంటి ఆహార పదార్థాలతో పాటు నీటిని కూడా స్వీకరించరాదని బత్తిని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. చేప ప్రసాదం స్వీకరించిన అనంతరం గంటన్నర వరకు కూడా ఆహారం, నీరు స్వీకరించరాదు.

నేరుగా రక్త ప్రసరణలో కలవడంతో ఫలితం..

ఔషధ గుణాలు కలిగిన ప్రసాదాన్ని చేప నోటిలో పెట్టి మింగడంతో అది కదులుతూ గొంతు ద్వారా జీర్ణాశయంలోకి వెళ్లి జీర్ణకోశాన్ని శుభ్రం చేస్తుందంటున్నారు. అంతేకాకుండా నేరుగా జీర్ణాశయంలో జీర్ణం అవుతుండడంతో చేప ప్రసాదం త్వరగా రక్త ప్రసరణలో కలిసి శ్వాసకోశ సంబంధ వ్యాధులను తగ్గిస్తుందంటున్నారు.

ఉచిత ఆహార పదార్థాల పంపిణీ...

చేప ప్రసాదం కోసం వచ్చే ప్రజలకు టీఎస్‌ బసవ కేంద్రం అధ్యక్షుడు డాక్టర్‌ నాగ్‌నాథ్‌ మాశెట్టి ఆధ్వర్యంలో ఈ నెల 7న ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉచితంగా ఆహార పదార్థాలను అందజేయనున్నారు. ఈ మేరకు ఆయన గురువారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్‌ గ్రౌండ్‌ను సందర్శించారు. ఆహార పదార్థాల పంపిణీ కోసం సొసైటీ కేటాయించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దూర ప్రాంతాల నుంచి ఒకరోజు ముందుగానే నగరానికి చేరకునే ప్రజల సౌకర్యార్థం టీ, టిఫిన్‌లతో పాటు మధ్యాహ్నం భోజనం, తాగునీటి పంపిణీ చేయనున్నామన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న నాగ్‌నాథ్‌ మాశెట్టి

ఇంజినీరింగ్‌లో ఆర్టిఫీషియల్‌ ఇంటెలిజెన్స్‌కు ప్రాముఖ్యం



సదస్సును ప్రారంభించిన ప్రొఫెసర్‌ బాలకృష్ణారెడ్డి, కళాశాల కరస్పాండెంట్‌ కె.కృష్ణారావు

అబిడ్స్‌: ఇంజనీరింగ్‌ విద్యలో ఆర్టిఫీషియల్‌ ఇంటెలిజెన్స్‌కు ఎంతో ప్రాముఖ్యత పెరిగిందని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్‌ ప్రొఫెసర్‌ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అబిడ్స్‌ మెథడిస్ట్‌ ఇంజినీరింగ్‌ కళాశాలలో గురువారం కంప్యూటర్‌ సైన్స్‌ ఇంజినీరింగ్‌ విభాగం ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్‌ కాన్ఫరెన్స్‌ ఆఫ్‌ రిసెంట్‌ అడ్వాన్స్‌ మెంట్‌ ఇన్‌ ఆర్టిఫీషియల్‌ ఇంటెలిజెన్స్‌ అండ్‌ సాఫ్ట్‌ కంప్యూటరింగ్‌పై సదస్సును కళాశాల కరస్పాండెంట్‌ కె.కృష్ణారావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రొఫెసర్‌ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ సంస్థల్లో పరిశోధన, విద్యా నైపుణ్యం బలోపేతం చేయడానికి అధునాతన ఏఐ సాంకేతికతలతో దాని సవరణలు విద్యా సిలబస్‌ ప్రాముఖ్యత గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో సెంటర్‌ ఆఫ్‌ ఎక్సలెన్స్‌ ఇన్‌ ఏఐ అండ్‌ ఎంఎల్‌ డైరెక్టర్‌ ప్రొఫెసర్‌ సీవీ సుధా విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌ అవకాశాలు సెంటర్‌ ఆఫ్‌ ఎక్సలెన్స్‌ కింద ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్‌ ప్రోగ్రామ్‌లను ప్రకటించారు. కళాశాల కరస్పాండెంట్‌, సెక్రెటరీ కృష్ణారావు మాట్లాడుతూ..ఈ సదస్సకు అద్భుతమైన స్పందన లభించిందన్నారు. 18 రాష్ట్రాల్లోని 200 సంస్థల నుంచి 1800 మందికి పైగా సహాయకులు 900 మంది పరిశోధన పత్రాలు సమర్పించినట్లు తెలిపారు. అదే విధంగా అమెరికా, ఇథియోఫియా, మలేషియా నుంచి అంతర్జాతీయ సమర్పణలు కూడా సమర్పించారని తెలిపారు. క్రీవ్‌ ఇంటర్నేషనల్‌ జనరల్‌ ఆఫ్‌ ఇంజినీరింగ్‌ అండ్‌ టెక్నాలజీలలో ప్రచురణ కోసం 377 పత్రాలను ఎంపిక చేశారని తెలిపారు. ఈ సందర్భంగా సమావేశ వివరాలను ప్రొఫెసర్‌ వి.బాలకృష్ణారెడ్డి కళాశాల కరస్పాండెంట్‌ కె.కృష్ణారావుతో కలిసి విడుదల చేయగా ప్రొఫెసర్‌ పీవీ సుధా ఈ ప్రొసిడింగ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్‌ ఎం.లక్ష్మీపతిరావు, పిన్సిపల్‌ డాకటర్‌ ప్రభు, సీఎస్‌ఈ విభాగాధిపతి డాక్టర్‌ లావణ్య పాములపర్తి, ప్రొఫెసర్‌ ఎం.శారద వరలక్ష్మి, కన్వీనర్‌ డాక్టర్‌ టి.ప్రవీణ్‌ కుమార్‌, డాక్టర్‌ యు.మౌయాలి తదితరులు పాల్గొన్నారు.

గోల్కొండ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తా



గోల్కొండ ఏరియా ఆసుపత్రిని సందర్శిస్తున్న జిల్లా కలెక్టర్‌ అనుదీప్‌ దురిశెట్టి, ఎమ్మెల్యే కౌసర్‌

గోల్కొండ: గోల్కొండ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని హైదరాబాద్‌ జిల్లా కలెక్టర్‌ అనుదీప్‌ దురిశెట్టి అన్నారు. గురువారం ఆయన ఎమ్మెల్యే కౌసర్‌ మోహియుద్దీన్‌తో కలిసి ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఆయన ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లో కలియతిరిగారు. ఆసుపత్రి సూపరింటెండెంట్‌ పి.వి.శ్రీనివాసరావుతో ఆసుపత్రి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ఔట్‌ పేషంట్స్‌, ఇన్‌ పేషంట్స్‌ విభాగం ఆక్యుపెన్సీ, రోగులకు అందుతున్న వివిధ రకాల ముందుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో దంత, కంటి విభాగాలకు కొత్త వైద్య పరికరాలు, మిషిన్‌లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను కోరారు. డీసీహెచ్‌ సూర్యశ్రీ, కార్పొరేటర్‌ మహ్మద్‌ నసీరుద్దీన్‌, నాయకులు హారూన్‌ఫరాన్‌, ఏకే పటాన్‌ ఉన్నారు.

బోనాల అభివృద్ధి పనులు ప్రారంభించాలి



జోనల్‌ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న గోపిశెట్టి రాఘవేందర్‌ తదితరులు

చార్మినార్‌: బోనాల జాతర ఉత్సవాల ప్రారంభానికి ముందే పాతబస్తీ లోని అన్ని ఆలయాల వద్ద అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి పూర్తి చేయాలని భాగ్యనగర్‌ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్‌ అన్నారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ చార్మినార్‌ జోనల్‌ కమిషనర్‌తో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి ఆషాఢ బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి ఇప్పటి నుంచే తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా జీహెచ్‌ఎంసీ తరపున అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే ప్రారంభించి బోనాల జాతర ఉత్సవాల కన్నా ముందే పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా అక్కన్న మాదన్న ఆలయ ప్రధాన రూట్‌లలో శిథిలావస్థకు చేరిన రోడ్డును బాగు చేయడంతో పాటు ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో శాలిబండలోని కాశీ విశ్వనాథ ఆలయం నుంచి నిర్వహించే అమ్మవారి ఘటస్థాపన ఊరేగింపు కోసం తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశం అనంతరం ఆయన ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ ప్రతినిధులతో కలిసి వినతిపత్రం అందజేశారు.

కార్వాన్‌లో ‘వన్‌ నేషన్‌ వన్‌ ఎలక్షన్‌’

గోల్కొండ: ప్రధాని మోదీ ప్రతిపాదించిన వన్‌ నేషన్‌ వన్‌ ఎలక్షన్‌ దేశానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని బీజేపీ కిసాన్‌ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవర శ్రీనివాస్‌ అన్నారు. గురువారం కార్వాన్‌ మర్చంట్స్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో వన్‌ నేషన్‌ వన్‌ ఎలక్షన్‌పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వన్‌ నేషన్‌ వన్‌ ఎలక్షన్‌ వల్ల వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని పొదుపు చేయవచ్చునన్నారు. పనిదినాలు వృథా కావడం వల్ల దేశం ఆర్థికంగా నష్టపోతుందన్నారు. ఉద్యోగాలు, వ్యవసాయం చేసే వారితో పాటు విద్యా రంగానికి కూడా దీని వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జొన్నకుంటి మధుసూధన్‌, గోదా లక్ష్మీకాంత్‌యాదవ్‌, రాధాకిషన్‌ తదితరులున్నారు.

కోట బోనాల నిర్వహణకు సహకరించాలి



ఏసీపీ సయ్యద్‌ ఫయాజ్‌కు ఆహ్వానపత్రం అందజేస్తున్న సాయిబాబాచారి తదితరులు

గోల్కొండ: గోల్కొండ కోట బోనాలకు సహకరించాలని టోలిచౌకి ఏసీపీ సయ్యద్‌ ఫయాజ్‌ అన్నారు. గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఈ నెల 26న ప్రారంభం అవుతుందని, ఆ రోజు జరిగే ఊరేగింపునకు హాజరుకావాలని కోరుతూ అమ్మవారి వృత్తిపని వారి సంఘం మాజీ అధ్యక్షుడు బి.సాయిబాబాచారి గురువారం ఆయనకు ఆహ్వానపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. వేలాదిగా బోనాల జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా భద్రత చర్యలు చేపడుతున్నామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పటికే బందోబస్తు కార్యనిర్వహన చర్యలు ప్రారంభించామన్నారు. బి.శ్రీకాంత్‌, బి.సురేష్‌చారి, మల్లేష్‌చారి, కె.జగదీష్‌, సంతోష్‌ తదితరులున్నారు.

మహిళలకు అధిక ప్రాధాన్యం ఇవ్వండి



పోలీసులతో మాట్లాడుతున్న డీసీపీ లావణ్య జాదవ్‌

అబిడ్స్‌: కుటుంబాలలో కలహాలు ఏర్పడినప్పుడు మహిళా పోలీస్‌స్టేషన్‌కు వచ్చే మహిళలకు పోలీస్‌ సిబంది అధికా ప్రాధాన్యత ఇచ్చి వారి వివరాలు తెలుసుకోవాలని నగర ఉమెన్‌ సేఫ్టీ వింగ్‌ డీసీపీ డాక్టర్‌ పి.లావణ్య జాదవ్‌ పేర్కొన్నారు. గురువారం గోషామహల్‌లోని సౌత్‌వెస్ట్‌ జోన్‌ మహిళా పోలీస్‌స్టేషన్‌ను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి మహిళల ఫిర్యాదులు, కేసుల నమోదు, కోర్టులలో పెండింగ్‌ కేసులు ఇతర రికార్డులని పరిశీలించి ఇన్‌స్పెక్టర్‌ శ్రీనివాసరావును అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ..మహిళలు పోలీస్‌స్టేషన్‌కు వచ్చినప్పుడు ముందుగా వారితో మర్యాదగా మాట్లాడి భార్యాభర్తలను కౌన్సెలింగ్‌ చేయాలన్నారు. మహిళలకు భరోసా వచ్చే విధంగా వారికి వివరించాలన్నారు. కేసుల దర్యాప్తులో కచ్చితమైన నిబంధనలు పాటించాలన్నారు. పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది అంతా ఆధునిక టెక్నాలజీ వాడాలన్నారు. ప్రతి ఒక్కరు కమిట్‌మెంట్‌గా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్‌ శ్రీనివాసరావు, ఎస్‌.ఐ.అనిత, అడ్మిన్‌ ఎస్‌ఐ గాయత్రి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆలయ వార్షికోత్సవాలు



పూజల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు జనగామ మధుసూదన్‌ గౌడ్‌ దంపతులు

చాంద్రాయణగుట్ట: ఉప్పుగూడ మహంకాళి ఆలయ పునర్నిర్మాణ 12వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో ఆలయ పూజారులు వేదాంత రాజనర్సింహాచార్యులు, పవన్‌ కుమార్‌ ఆచార్యుల చేతుల మీదుగా అమ్మవారికి సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అష్టోత్తర మండపారాధన, ధ్వజారోహణ పూజ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా సాయంత్ర షోడశ ఆరాధన, మహిళా మాతృమూర్తులతో లలితా సహస్ర కుంకుమార్చన, మహా హారతి, ఉత్సవ విగ్రహాలతో పల్లకీ ఊరేగింపు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ సభ్యులు, వివిధ ఆలయాల అధ్యక్ష, కార్యదర్శులు, బస్తీవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు జనగామ మధుసూదన్‌గౌడ్‌ మాట్లాడుతూ.. ఆలయ వార్షికోత్సవాలను ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు.

వాటర్‌ బోర్డులో పాత బకాయిలు ఇప్పించాలి



భట్టి విక్రమార్కను కలిసిన పోల్కం శ్రీనివాస్‌

అఫ్జల్‌గంజ్‌: వాటర్‌బోర్డులో పెండింగ్‌ బకాయిలు ఇప్పించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌ కమిటీ ఓబీసీ సెల్‌ జనరల్‌ సెక్రెటరి పోల్కం శ్రీనివాస్‌ విజ్ఞప్తి చేశారు. గురువారం భట్టి విక్రమార్కను కలిసి మెమోరాండం అందజేశారు. అనంతరం పోల్కం శ్రీనివాస్‌ మాట్లాడుతూ..గత బీఆర్‌ఎస్‌ ప్రభుత్వ హయాంలో జరిగిన పనులపై స్టేట్‌ విజిలెన్స్‌ రిపోర్ట్‌ వాటర్‌బోర్డు ఎండీ అశోక్‌రెడ్డికి అందినా ఇంతవరకు పాత బకాయలు చెల్లించడం లేదన్నారు. వేలాది మంది చిన్నా చితకా కాంట్రాక్టర్లు పనులు చేసి అప్పుల పాలయ్యారని ఆయన అన్నారు. సంవత్సరాలు గడుస్తున్నా..పాత బకాయలు చెల్లించనిచో కాంట్రాక్టర్లు ఎలా బతకాలని ఆయన ప్రశ్నించారు. వెంటనే కాంట్రాక్టర్ల పాత బకాయాలు ఇచ్చి ఆదుకోవాలని సూచించారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



నిజాం కళాశాలలో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్‌ రాజశేఖర్‌



పబ్లిక్‌గార్డెన్స్‌లో వాకర్స్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో..



దుర్గానగర్‌ భారత అభ్యుదయ ఉన్నత పాఠశాలలో..



మొక్కలకు నీరు పోస్తున్న ఏలు సింగ్‌ మేరు



మొక్కలు నాటుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌, కలెక్టర్‌ అనుదీప్‌ దురిశెట్టి, ఎమ్మెల్యే కౌసర్‌



కార్యక్రమంలో హైకోర్టు యాక్టింగ్‌ సీజే జస్టిస్‌ సుజయ్‌పాల్‌, జస్టిస్‌ పంచాక్షరి, నాంపల్లి కోర్టు జడ్జిలు

గన్‌ఫౌండ్రీ: పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని నిజాం కళాశాల ప్రిన్సిపాల్‌ ప్రొఫెసర్‌ ఏవీ రాజశేఖర్‌ అన్నారు. గురువారం నిజాం కళాశాలలో ఆయిస్టర్‌ స్వచ్ఛంద సంస్థ, కళాలశాల సంయుక్తాధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ ప్రిన్సిపాల్‌ ఎస్‌.రేణుకా, ఆయిస్టర్‌ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌.సునీల్‌, నిజాం కళాశాల యూనిట్‌ అధ్యక్షులు శివకుమార్‌ రాతోడ్‌ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్‌గార్డెన్స్‌లో..

నాంపల్లి: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నాంపల్లి పబ్లిక్‌గార్డెన్స్‌లో వాకర్స్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లకార్డులను ప్రదర్శిస్తూ ర్యాలీని చేపట్టారు. పర్యావరణ కార్యకర్త మహ్మద్‌ అబిద్‌ అలీ మాట్లాడుతూ.. పబ్లిక్‌ గార్డెన్స్‌ను ఉద్యానవన శాఖ అధికారులు చెత్త బుట్టగా మార్చేశారని ఆరోపించారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన అధికారులు ప్రైవేట్‌ స్కూల్‌ బస్సులను అనుమతిస్తున్నారని విమర్శించారు. అనంతరం వాకర్స్‌కు మొక్కలను పంపిణీ చేశారు.

దుర్గానగర్‌లో..

జియాగూడ: ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని నెహ్రూ యువ కేంద్ర మై భారత హైదరాబాద్‌ డిస్ట్రిక్ట్‌ ఆఫీసర్‌ ఖుష్బు గుప్తా అన్నారు. గురువారం పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని దుర్గానగర్‌లో గల భారత అభ్యుదయ ఉన్నత పాఠశాల, శాంతి నగర్‌ శ్లోకా ది స్కూల్‌లో పర్యావరణ పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు గోగికార్‌ నరేష్‌ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం, వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్‌ ఇండియా డో కరాటే ఫెడరేషన్‌ ఉప కోశాధికారి మల్హాంకార్‌ శ్రీ బాలజీ, శ్లోకా స్కూల్‌ ప్రిన్సిపాల్‌ నాగేశ్వర్‌, అమితా ఛరణ్‌, సత్‌పాల్‌ సింగ్‌, రాఘవేందర్‌ పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలి..

గోల్కొండ: నాటిన ప్రతి మొక్కను పరిరక్షించుకోవాలని హైదరాబాద్‌ జిల్లా ఇన్‌చార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్‌ అన్నారు. పర్యావరణ పరిరక్షన దినోత్సవం సందర్భంగా గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ అనుదీప్‌ దురిశెట్టి, ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గోల్కొండ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో వ్యాపించి ఉన్న మొక్కలు, చెట్లు తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌ మహ్మద్‌ నసీరుద్దీన్‌, ఆసుపత్రి మెడికల్‌ సూపరిండెంటెంట్‌ డాక్టర్‌ పి.వి.శ్రీనివాసరావు, డాక్టర్‌ సూర్యశ్రీ, సీనియర్‌ ఫిజిషియన్‌ డాక్టర్‌ మహ్మద్‌ మజర్‌ఉల్లా, ఆర్‌ఎంవో డాక్టర్‌ రాకేష్‌కుమార్‌ తదితరులున్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి...

సిటీ కోర్టులు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ హైకోర్టు యాక్టింగ్‌ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌ సుజయ్‌పాల్‌ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం నాంపల్లి క్రిమినల్‌ కోర్టు బార్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హైకోర్టు యాక్టింగ్‌ సీజే సుజయ్‌పాల్‌ హాజరై మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ అనేది మానవ మనుగడకు చాలా ముఖ్యమైన అంశమని తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి, లీగల్‌సెల్‌ రాష్ట్ర సెక్రటరీ పంచాక్షరి, సీబీఐ ప్రిన్సిపల్‌ స్పెషల్‌ కోర్టు జిల్లా జడ్జి రఘురాం, నాంపల్లి క్రిమినల్‌ కోర్టు సెషన్స్‌ కోర్టు జడ్జి బి.సురేశ్‌, మొదటి మెట్రోపాలిటన్‌ సెషన్స్‌ కోర్టు జడ్జి వినోద్‌కుమార్‌, ఇతర జడ్జిలు, బార్‌ అసోసియేషన్‌ ప్రెసిడెంట్‌ కె.రవికిషోర్‌ పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ రహిత సమాజం అవసరం...

చార్మినార్‌: ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌ కాలుష్యాన్ని అంతం చేయడంపై దృష్టి సారించాలని ప్రిన్సిపల్‌ చీఫ్‌ కన్జర్వేటర్‌ ఆఫ్‌ ఫారెస్ట్‌ (వైల్డ్‌ లైఫ్‌) ఏలు సింగ్‌ మేరు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆయన జూలో జరిగిన ప్లాంటేషన్‌ కార్యక్రమంతో పాటు స్వచ్ఛతా జూ, వెబ్‌ నార్‌, పాములపై అవగాహన తదితర కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ జూ అధికారులు, సిబ్బందితో కలిసి కొత్తగా మొక్కలు నాటి నీరు పోశారు. తెలంగాణ జూ పార్క్‌ లా డైరెక్టర్‌ డాక్టర్‌ సునీల్‌ ఎస్‌ హీరేమత్‌ తదితరులు పాల్గొన్నారు.